క్లుప్తంగా

వైద్య పరీక్షలు, మందుల పంపిణీ



సైకిళ్లు అందజేస్తున్న భద్రత బలగాలు

దుమ్ముగూడెం: సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ స్థాపన దినోత్సవం సందర్భంగా పాలోడి క్యాంపులో సివిక్‌యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఛత్తీస్‌గఢ్ సెక్టార్ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాకేష్ అగర్వాల్, 217 బెటాలియన్ కమాండెంట్ విజయ్ శంకర్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనిలో భాగంగా పాలోడి, ఆమపెంట, కాసారం, సానంపెంట గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను అందజేశారు. అలాగే గ్రామస్తులకు సైకిళ్లు, దుప్పట్లు, పాత్రలు, సోలార్ లైట్లు, ఫద్వా, టెలివిజన్, స్కూల్ యూనిఫాం, బ్యాగులు తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 217 అసిస్టెంట్ కమాండెంట్ నితీష్ కుమార్ డాక్టర్ అమితవ్ సాహులు మాట్లాడుతూ.. ప్రజలకు పలు సూచనలు చేశారు.

నేడు హుండీ లెక్కింపు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ ఇన్ గేట్ వద్ద ఉన్న కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించనున్నట్లు ఆలయ అధికారి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ లెక్కింపు కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటల నుంచి హుండీలు తెరవడంతో ప్రాంభమవుతుందని పేర్కొన్నారు.

బహిరంగ వేలం..

భద్రాచలం పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో ఆవరణలోని వివిధ పనుల నిర్వాహణ కోసం శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించన్నుట్లు ఆలయ అధికారి బుధవారం ఒక ప్రటనలో తెలిపారు. దేవస్థానంలో కొబ్బరికాయలు, పూజ సామాగ్రి, కూల్‌డ్రిక్స్, వాటర్ బాటిల్స్, కొబ్బరి చిప్పలు సేకరించుట కోసం, పూలు, పూలదండలు విక్రయించడం, భక్తులు అమ్మవారికి సమర్పించిన చీరెల సేకరణలో పాటు దీక్షా వస్త్రములు విక్రయించడం, నిమ్మకాలు విక్రయించుటకు బహిరంగా వేలం నిర్వహించున్నని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఆలయ అధికారుల నిర్దేశించిన డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవసిందిగా ఆలయ అధికారి సూచించారు.

బీఆర్‌ఎస్ నాయకుల రాస్తారోకో.. అరెస్ట్

మణుగూరురూరల్: మణుగూరు పట్టణ ప్రధాన రహదారికి మరమ్మతులు చేయించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం సురక్షాబస్టాండ్ ప్రాంతంతో నాయకులు రాస్తారోకో చేపట్టారు. విషయం తెలుసుకున్న మణుగూరు ఎస్సై మేడ ప్రసాద్, సిబ్బందితో కలిసి సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. ఆందోళనకారులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. సమస్యలపై పోరాడుతుంటే ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయిస్తుందన్నారు. అరెస్టైన వారిలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, నాయకులు బొలిశెట్టి నవీన్, నూకారపు రమేష్, ఎడ్ల శ్రీనివాస్, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, అక్కి నర్సింహారావు, ఆవుల నర్సింహరావు, మేకల రవి, యువజన నాయకులు రవిప్రసాద్, రంజిత్‌కుమార్ ఉన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

బూర్గంపాడు: పబ్లిక్ పరీక్షలు రాస్తున్న పదో తరగతి విద్యార్థులకు పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. బూర్గంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లో బుధవారం మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి చేతుల మీదుగా ప్యాడ్స్, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో పీఎస్ఆర్ యూత్ బాదం మణికంఠారెడ్డి, బెల్లంకొండ వాసుదేవరావు, కాటం వెంకట్రామిరెడ్డి, ప్రభాకర్ యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల పరిధిలోని సీతరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మేరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు బుధవారం పరీక్ష ప్యాడ్లు, జామెంట్రి బాక్సులు, పెన్నులు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మర్రి సాంబారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అన్యాయం

గుండాల: విద్యారంగానికి 7.57 శాతం మాత్రమే నిధులు కేటాయించడం అన్యాయమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ప రాజేష్ ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అజిత్, అఖిల్, ప్రణయ్, సురేష్, కుమార్, వెంకటేష్, నరేష్, కుమార్ పాల్గొన్నారు.

విజయీభవ!

రేపటి నుంచి పది పరీక్షలు

- పుస్తకాలతో కుస్తీ ఇక ముగిసినట్లే..
- రివిజన్‌కు మాత్రమే కొంత అవకాశం
- భయాందోళనలు వద్దంటున్న నిపుణులు

పదో తరగతి విద్యార్థులు ఇంతకాలం పుస్తకాలతో కుస్తీ పట్టారు. ఇక పరీక్షల సమయం ఆసన్నమైంది. అయితే తొలిసారిగా పబ్లిక్ పరీక్షలకు హాజరు కాబోతుండడంతో కొందరు విద్యార్థులు బెంబేలెత్తుతున్నారు. పరీక్షలను ఎలా ఎదుర్కోవాలో తెలియక హైరానా పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ముఖ్యంగా పరీక్షలపై భయం వీడితే విజయం సాధ్యమని సూచిస్తున్నారు.



పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

దుమ్ముగూడెం: పదో తరగతి పరీక్షలకు సంబంధించి దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాల, రేగుబల్లి బాలికల ఆశ్రమ పాఠశాల, కొత్తపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల సెంటర్లలో 490 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో బాలురు 221మంది, బాలికలు 269 మంది పరీక్షలకు హాజరు అవుతున్నారు.

పరీక్షలపై సూచనలు..

పలువురు ఉపాధ్యాయుల అందిస్తున్న సూచనల ప్రకారం..

- విద్యార్థులు పరీక్షలంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రణాళికబద్ధంగా చదివితే సరిపోతుంది.
- పరీక్ష కేంద్రంలో హైరానా పడకుండా ప్రశ్నపత్రాన్ని మొత్తం ఒకసారి చదివి, దాంట్లో తమకు తెలిసిన ప్రశ్నలకు జవాబు రాయాలి. రాని వాటికి చివరిలో సమాధానం రాయాలి. దీనివల్ల సమయం వృథా కాకుండా ఉంటుంది.
- ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.
- పరీక్ష కేంద్రాలకు కూడా ఆగమేఘాల మీద కాకుండా ఓ గంట ముందు వెళ్తే ప్రశాంతంగా ఉంటుంది. ఉరుకులు, పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు వెళ్తే ఆందోళన తప్పా ఏమీ ఉండదు.

ఆరోగ్యం జాగ్రత్త..

దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యధికారి డాక్టర్ పుల్లారెడ్డి సూచనల ప్రకారం..

- రాత్రి 10.30 తర్వాత చదవకూడదు. ఒకవేళ చదివినా ఆ సమయంలో 30 శాతం మాత్రమే మన మెదడు గ్రహిస్తుంది.
- తెల్లవారుజామున 4గంటలకు చదివితే మెదడుకు వంద శాతం గ్రహించే శక్తి ఉంటుంది. కాని ఎనిమిది గంటలపాటు నిద్ర ఉండాలి.
- సెల్ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలి.
- సరైన ఆహారం.. ముఖ్యంగా ద్రవ పదార్థాలతో కూడిన ఆహారం తీసుకోవాలి.
- కొబ్బరి బోండాలు, గ్లూకోజ్ నీటిని అధికంగా వాడాలి.
- సమయానికి భోజనం చేయాలి.
- మనస్సు ప్రశాంతంగా ఉంచుకోవాలి.
- పరీక్షకు వెళ్లే ముందు ఒత్తిడిని అధిగమించాలి.

సర్వం సిద్ధం..



అన్నపురెడ్డిపల్లి: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ ఆనంద్‌కుమార్

అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ): పదో తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద్‌కుమార్ తెలిపారు. బుధవారం ఎర్రగుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు పరీక్షలపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లిలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన ఉద్యోగి సంపత్ చేత పరీక్షలు రాసే సమయంలో మానసిక ప్రశాంతతపై అవగాహన కల్పించారు. మండలంలో మొత్తం 303 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరుకానున్నట్లు ఎంఈఓ తెలిపారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం మండలంలో టెన్త్ పరీక్షల నిర్వాహన కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు ఎంఈఓ టి.రమ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన 5 సెంటర్లలో మొత్తం 966 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వివరించారు.అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూయడంతో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

ముసలమ్మ జాతర ప్రారంభం

గుండాల: ఈసం వంశీయుల ఇలవేల్పు దూలుగొండ తల్లి జాతర బుధవారం రోళ్లగడ్డలో ఘనంగా ప్రారంభమైంది. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈసం, వంశీయులు, పూజారులు, వడ్డెలు ప్రత్యేక పూజలతో మండ మెలుగుట, గుడి మెలుగుట కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం దేవతను గద్దెలపై ప్రతిష్ఠించడంతో నిండు జాతర మొదలవుతుంది.

గోవింద రాజు జాతర..

మండలంలోని చెట్టుపల్లి గ్రామంలో సనప వంశీయుల ఇలవేల్పు గోవిందరాజు జాతర బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. గుడిని శుద్ధి చేసి, గోవిందరాజును గుట్టనుంచి తీసుకువచ్చారు. తలపతులు సనప, మాడే వంశీయులు రాంబాబు, మాడె నర్సయ్య, వడ్డెలు కల్తి నర్సయ్య, కల్తి రాములు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవుడిని డోలి చప్పుళ్లతో నృత్యాలు చేసుకుంటూ గుడికి తీసుకవచ్చారు. గురువారం గద్దెపై దేవుడిని ప్రతిష్ఠించడంతో నిండు జాతర మొదలవుతుంది.

వితరణ..

మణుగూరుటౌన్: మండలంలోని తిర్లాపురం పంచాయతీలో ఈ నెల 5వ తేదీన చింతలరాములుకు చెందిన రేకుల ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమవగా.. నిరాశ్రయుడైన బాధితుడికి వాసవీక్లబ్ సభ్యులు అండగా నిలిచారు. బుధవారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో రూ.5వేల విలువైన గ్యాస్‌తో పాటు నిత్యావసరాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, ఐపీసీ బండారు నర్సింహారావు, చిత్తలూరి రమేశ్ స్థానికులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్‌ను బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యతోపాటు వంటలపైన కూడా దృష్టి సారించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిచామని తెలిపారు. ఆద్యంతం వినోదాత్మకంగా సాగిన ఈ కార్యక్రమంలో సుమారు 48 స్టాల్స్‌లో విద్యార్థులు రకరకాల వంటలతో పసందైన రుచులతో ఆకట్టుకున్నారు. అకడమిక్ కోఆర్డినేటర్ హిమజ, హిస్టరీ అధ్యాపకులు డాక్టర్ కిరణ్ కుమార్ న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించి తమ వంటలతో విభిన్న రుచులను పరిచయం చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఫుడ్ ఫెస్టివల్‌లో వంటల వివరాలు తెలుసుకుంటున్న ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్

ఎకో క్లబ్ కోఆర్డినేటర్ బి.సుధాకర్ రావు, భాగ్య కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.సమీరా, జువాలజీ డిపార్ట్‌మెంట్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తునికాకు సేకరణ ప్రారంభించాలి

దమ్మపేట: అటవీ ప్రాంతాల్లో తునికాకు సేకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకుడు అమర్లపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిరసన చేపట్టారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమర్లపూడి రాము మాట్లాడుతూ.. వేసవి కాలంలో గిరిజనులకు ఉపాధినిచ్చే తునికాకు సేకరణను ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పండూరి వీరబాబు, కాకా వెంకటేష్, తెల్లం నాగేష్, చెన్నారావు, సీత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

బూర్గంపాడు: కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు చల్లా వెంకటనారాయణ అన్నారు. బూర్గంపాడు ప్రధాన కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా అమోదించటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మారం వెంకటేశ్వరరెడ్డి,మందా నాగరాజు, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, భజన సతీష్, పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, భజన ప్రసాద్, యడమకంటి సుధాకర్‌రెడ్డి, దాసరి సాంబయ్య, కాటం వెంకట్రామిరెడ్డి, చిప్పా రాజు, భూక్యా సుగుణ తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో కెరీర్ గైడెన్స్



గురుకుల కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుండాల: ఐటీడీఏ పీఓ రాహుల్ ఆవిష్కరించిన కేరీర్ గైడెన్స్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గురుకులాల సమన్వ కర్త జి.నాగార్జున, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ అన్నారు. స్థానిక గురుకుల కళాశాలలో బుధవారం కేరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలోని ప్రభుత్వ రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ సురేష్, సీఐ రవీందర్, అధ్యపకులు పాల్గొన్నారు.

'గేట్' పరీక్షలో ర్యాంకు

బూర్గంపాడు: ఆల్ ఇండియా గేట్ పరీక్షలో సారపాక విద్యార్థి ప్రతిభ చాటుకున్నాడు. సారపాకకు చెందిన పంపన చరణ్‌తేజ్ ఆల్ ఇండియా గేట్ పరీక్షలో 1060వ ర్యాంకు సాధించాడు. చరణ్‌తేజ్ తండ్రి రమేష్ ఓ న్యూస్ చానల్‌లో రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను గేట్‌లో మంచి ర్యాంకు సాధించగలిగానని చరణ్‌తేజ్ సాక్షికి తెలిపారు. స్థానిక నాయకులు, అధికారులు విద్యార్థిని అభినందించారు.

వంట సామగ్రి పంపిణీ

అన్నపురెడ్డిపల్లి/చంద్రుగొండ: ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్నం భోజన పథకం కార్మికులకు వంట పాత్రలను బుధవారం పంపిణీ చేశారు. అన్నపురెడ్డిపల్లికి సంబంధించి ఎంఈఓ ఉండేటి ఆనంద్‌కుమార్, చంద్రుగొండ ఎంఈఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ పాత్రలను ప్రభుత్వ పాఠశాలలకు చెందిన మధ్యాహ్నం భోజన వంటకాలు చేసే కార్మికులకు అందించారు.

ఫాంపాండ్ నిర్మాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

చంద్రుగొండ: రైతులు తమ పంటపొలాల్లో ఉపాధి పథకం ద్వారా ఫాంపాండ్‌ల నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖాధికారి వినయ్ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. వర్షపునీరు భూమిలో ఇంకేందుకు, సాగునీటి కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో విధిగా ఫాంపాండ్‌ల నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. ఫాంపాండ్‌ల వలన ఉపయోగాలను రైతులు గుర్తించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

22న పర్ణశాలలో వేలం పాటలు

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల పంచాయతీలో 2025-26 సంవత్సరానికి గాను వాహన పార్కింగ్, బోట్ షికార్, మరుగుదొడ్ల నిర్వహణకు ఈ నెల 22వ తేదీన వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఎంపీఓ రామకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో ఎస్టీ కులానికి చెందిన వ్యక్తులు మాత్రమే పాల్గొనాలని, ఏజెన్సీ ఏరియా సర్టిఫికెట్ జతచేసి పాటలో పాల్గొనాలని సూచించారు. వేలంలో పాల్గొనేవారికి గ్రామ పంచాయతీకి ఎటువంటి బాకీ ఉండకూడదని తెలిపారు. వేలం నిర్వహణకు ముందే దరఖాస్తు, డిపాజిట్‌ను గ్రామ పంచాయతీకి సమర్పించాలని తెలిపారు. పాటలో పాల్గొనదలచిన వారు 2025 సంవత్సరంలో పంచాయతీ కార్యదర్శి నుంచి పొందిన రూ.5లక్షల సాల్వెన్సీ సర్టిఫికెట్, రూ.5లక్షల నగదు, లేదా డీడీ గ్రామ పంచాయతీకి సమర్పించాలని ఆయన సూచించారు.

యువ వికాస్ యోజనకు దరఖాస్తు చేసుకోండి

భద్రాచలంటౌన్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ వికాస్ యోజన పథకానికి అర్హులైన నిరుద్యోగ యువత ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ నారాయణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజీవ్ వికాస్ యోజన పథకానికి పథకానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ, కుల, విద్య అర్హత ధ్రువీకరణ పత్రాలతో పాటు ఫోటో, ఫోన్ నంబర్‌తో పూర్తి వివరాలను ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఓటర్ జాబితాపై సమావేశం

మణుగూరురూరల్: మండల కేంద్రంలోని మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితాపై తహసీల్దార్ రాఘవరెడ్డి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఓటర్ జాబితాను సిద్ధంగా ఉంచామని, జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని సూచించారు. సమావేశంలో ఎలక్షన్ డీటీ రాజేశ్వరరావు, నాయకులు పీరినాకి నవీన్, శివసైదులు, పోశం నర్సింహరావు, కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, సరెడ్డి పుల్లారెడ్డి, సుధాకర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల బాధ్యులతో ఓటు నమోదుపై సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, తహసీల్దార్ వనం కృష్ణ ప్రసాద్ బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారు ఓటర్లు నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని, ఓటరు కార్డుల్లో సవరణల కోసం ఆయా ఫారాలను నింపి ఇవ్వాలన్నారు. అలాగే నియోజకవర్గంలోని 184 పోలింగ్ బూత్‌లకు సంబంధించి రాజకీయ పార్టీల బాధ్యులు బూత్ స్థాయి ఏజెంట్ (బీఎల్ఏ)లను నియమించి, తుది జాబితాను స్థానిక కార్యాలయంలో అందించాలని కోరారు. సమావేశంలో ఎన్నికల నాయబ్ తహసీల్దార్ ఎస్‌డి.హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ సీహెచ్‌వి రామకృష్ణ, పార్టీ నాయకులు తుమ్మా రాంబాబు, సత్యవరపు సంపూర్ణ, గన్నిన రామకృష్ణ, నార్లపాటి శ్రీనివాసరావు, బండారు చంద్రశేఖర్, మడకం ప్రసాద్, బి.చిరంజీవి పాల్గొన్నారు.



అశ్వారావుపేట: సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కృష్ణ ప్రసాద్

ఎస్సెస్సీ విద్యార్థులకు వీడ్కోలు

బూర్గంపాడు: బంగారు భవిష్యత్ బాటకు పదో తరగతి తొలిమెట్టు అని బూర్గంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రవిలాదేవి అన్నారు. పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను బుధవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణతో బాధ్యయుతంగా చదువులు కొనసాగించాలన్నారు.

దుమ్ముగూడెం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఏవీ రామారావు మాట్లాడారు.. పరీక్షలకు దూర ప్రాంతం వెలుతున్న విద్యార్థుల సౌకర్యార్థం ఆటో సదుపాయం కోసం యలమంచిలి సీతారామయ్య ట్రస్ట్ రూ.2 వేల ఆర్థిక సహాయం అందచేశారన్నారు. అలాగే ప్రస్తుత పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రథమ స్థాయిలో మార్కులు సాధించిన వారికి బైరెడ్డి రాము భార్య వెంకట రమణ జ్ఞాపకార్థం రూ.2వేల 116, గొరారపు గౌరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు నరసింహారావు రూ.వేయి ఆర్థిక సహాయం, స్కూల్ టీచర్ శాస్త్రి రూ.వెయ్యి ప్రథమ స్థాయి మార్కులు వచ్చిన విద్యార్థికి అందజేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొత్తూరి సీతారామారావు, షేక్ హుస్సేన్ అహ్మద్, మొసలి రాంబాబు, బైరెడ్డి సతీష్, కర్రి రవీంద్ర కుమార్, వేణు, సురేష్, తల్లిదండ్రులు, టీచర్లు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని మామిళ్లవారిగూడెం ఉన్నత పాఠశాలలో బుధవారం తొమ్మిదో తరగతి విద్యార్థులంతా కలిసి పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పొన్నగంటి ప్రసాద్‌రావు మాట్లాడుతూ.. పరీక్షలు ప్రశాంతంగా రాయాలని సూచించారు. అలాగే పరీక్షలు రాసే విధానం గురించి అవగాహన కల్పించి, హాల్ టికెట్లను అందించారు. ఉపాధ్యాయులు కమల్, శ్రీనివాస్, కృష్ణ, రామారావు పాల్గొన్నారు.



బూర్గంపాడు: వీడ్కోలు సభలో పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు



దుమ్ముగూడెం: సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం ఏవీ రామారావు

సీఎం, మందకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఆమోదిస్తూ.. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై ఎమ్మార్పీఎస్, బీసీ కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలుచోట్ల కార్యక్రమాలు ఏర్పాటు చేసి మందకృష్ణ మాదిగ చిత్రపటాలు, అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. మరోవైపు, కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. - సాక్షి నెట్‌వర్క్



అశ్వారావుపేటరూరల్: క్షీరాభిషేకం చేసి నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మణుగూరుటౌన్: ప్రజాభవన్‌లో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చంద్రుగొండ: మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మల్లు స్వరాజ్యం వర్ధంతి

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలోని సీపీఎం కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఆమె చిత్రపటం ఎదుట జోహార్లు అర్పించారు. ఆమె పోరాటాలను శ్లాఘించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఐలూరి రామిరెడ్డి, పెద్దిని వేణు, రాయి రాజా, విప్పర్ల వెంకటేశ్వర్లు, సీహెచ్ రాజా, దాసరి సీతారాములు, రాయల విశ్వనాథం పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

గుండాల: ఆళ్లపల్లి మండల కేంద్రంలో రోడ్డును ఆక్రమించిన వ్యక్తిపై నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేసి, రోడ్డును పునరుద్ధరించాలని ఆదివాసీ ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రోడ్డు ఆక్రమనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఏజెన్సీలో 1/70 చట్టానికి విరుద్ధంగా భూమి మార్పిడి గిరిజనేతరులకు వర్తించదని పేర్కొన్నారు.

వాటర్ ప్లాంట్లపై..

మణుగూరురూరల్: మండలంలోని ఇష్టానుసారంగా నిర్వహిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మినరల్ వాటర్ ప్లాంట్లలో కనీస స్టాండర్డ్స్ పాటించకుండా వాటర్ ప్లాంట్లను, క్యాన్‌లను సరిగా శుభ్రం చేయకుండా ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. తద్వారా ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, పర్ణశాల
దుమ్ముగూడెం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ప్రకటన నెం. 01/గ్రా.ప. పర్ణశాల/2025 ది. 19-03-2025

వేలం ప్రకటన

తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, సెక్షన్ 98ని అనుసరించి, పర్ణశాల గ్రామపంచాయతీ యందు వాహన పార్కింగ్, గోదావరి యందు బోటు షికారు రుసుములు వసూలు చేసుకొను మరియు ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ నిమిత్తం సెక్షన్ 225 క్రింద సెక్షన్ 79 క్రింద జారీ కాబడిన జి.వో.యం.యస్.నెం. 96 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ది. 18-04-2018 అనుసరించి జారీ చేయనైనది.

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియతేయునది ఏమనగా, గ్రామపంచాయతీ పర్ణశాల వారిచే 2025-26 సంగరం నకు గాను వాహన పార్కింగ్, గోదావరి యందు బోటు షికారు రుసుములు వసూలు చేసుకొను మరియు ప్రజా మరుగు దొడ్ల నిర్వహణ నిమిత్తం బహిరంగ వేలము ద్వారా ది. 22-03-2025 శనివారం రోజున ఉదయం 10-00 గంగల నుండి పంచాయతీ కార్యాలయంలో అధికారుల సమక్షంలో నిర్వహించబడును.

ఇట్టి బహిరంగ వేలమునకు నిబంధనలు

1) ఈ బహిరంగ వేలం పాటలో షెడ్యూల్ తెగలు (ST) కులస్థులు ఏజెన్సీ ఏరియా సర్టిఫికెట్ గలవారు మాత్రమే పాల్గొనవలెను. కులం సర్టిఫికెట్, దరఖాస్తుతో పాటు జతపరచవలెను.
2) వేలములో పాల్గొనువారు గ్రామపంచాయతీకి ఎటువంటి బాకీ ఉండరాదు. ఉన్నచో పాటలో పాల్గొనుటకు అనర్హులు.
3) వేలంపాటల కాల పరిమితి ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు ఉంటుంది.
4) వేలములో పాల్గొనువారు ది. 22-03-2025న వేలం నిర్వహణకు ముందే దరఖాస్తు మరియు డిపాజిట్‌ను గ్రామపంచాయతీకి సమర్పించవలెను.
5) పాటలో పాల్గొనువారు 2025 సంగరంలో పంచాయతీ కార్యదర్శి నుండి పొందిన రూ॥ 5,00,000/- లక్షలకు సాల్వెన్సీ సర్టిఫికెట్ (ఒరిజినల్) మరియు రూ॥ 5,00,000 లు నగదు లేదా డి.డి. గ్రామపంచాయతీకి సమర్పించవలెను.
6) పాటదారుడు పాట అయిన (3) రోజులలో పాట మొత్తంలో 80% చెల్లించిన తర్వాత నాన్ జ్యుడిషియల్ స్టాంప్‌పై అగ్రిమెంట్ చేసిన తర్వాత పాట అప్పగించబడును. మిగిలిన మొత్తంను 3 నెలలు అనగా 90 రోజులలోపు చెల్లించవలెను. లేని యెడల పాటదారుడు తన వేలం పాట హక్కును కోల్పోవును. డిపాజిట్ మొత్తము తిరిగి చెల్లించబడదు.

*షరతులు వర్తిస్తాయి

ఇట్లు

యస్. శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, పర్ణశాల, సెల్ : 95730 34092

బి. రామక్రిష్ణ, ప్రత్యేక అధికారి, గ్రామ పంచాయతీ, పర్ణశాల, సెల్: 99632 73631

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 భద్రాచలం ఎన్. లక్ష్మయ్య - 80742 70476
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్.దుర్గాంప్రసాద్-9000327175. టోల్‌ఫ్రీ నెం.:1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

యస్.రవిబాబు - 99516 02914
ఎన్. జయరాజు - 9652868642
కె. మధు - 97059 44416